పత్రిక ప్రకటన కాకినాడ, అక్టోబరు 10, 2019

## ఆరోగ్య పథకాలు అమలులో రాష్ట్రం ఆదర్శం

- డిప్యూటీ సిఎం పిల్లి సుభాష్‌చంద్రబోస్

ప్రజారోగ్య పరిరక్షలో భాగంగా వినూత్న కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని ఈ ఘనత మాజీ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి కి తక్కుతుందని డిప్యూటీ సిఎం పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. వైఎస్సార్ కంటి వెలుగు పథకం ప్రారంభోత్సవం సందర్భంగా కాకినాడ ఎపిఎస్‌పి జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి అమలు చేసిన ఆరోగ్యశ్రీ పథకం సత్ఫలితాలు ఇవ్వడంతో పాటు ఇతర రాష్ట్రాలకు ఆదర్శమైందన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలు ఆరోగ్య సదుపాయాలు పొందుతున్నారన్నారు. అదే విధంగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని కూడా మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో వైఎస్ఆరే ప్రారంభించారన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వ్యవసాయ శాఖ, సహకార శాఖ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు పట్ల విజన్ ఉన్న నాయకునిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కంటి వెలుగు పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా వుండటంతోపాటు మంచి కంటిచూపు ఉండటం కోసం కంటి పరీక్షలు ప్రజలందరికీ విడతల వారీగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారిని వైద్య పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్ల అందజేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలో ఏడున్నర లక్షల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అదే విధంగా పాఠశాలల్లో విద్యార్థులకు అమలుచేసే మధ్యాహ్నం భోజన పథకానికి నాణ్యత కలగిన బియ్యం పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులు ఆరోగ్యంతో ఉండడం ద్వారా వారి మనో వికాసాలకు వీలుకలుగుతుందని, ఈ మేరకు ప్రభుత్వం విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్నిప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు వచ్చే 3-4 సంవత్సరాల్లో పూర్తి స్థాయిలో మారనున్నాయని, ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక ప్రత్యేక విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. పేద కుటుంబాలకు విద్యను ప్రోత్సహించడానికి అమ్మఒడి కార్యక్రమాన్ని అమలు చేయనున్నామన్నారు. ఈ మేరకు విద్యార్థులు ప్రభుత్వం ఇచ్చే సహకారంతో ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. అదే విధంగా బాలికలు కూడా చదువు మధ్యలో ఆపేయకుండా ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. కాకినాడలోని ఎ.పి.యస్.పి. ఉన్నత పాఠశాలకు మంచి చరిత్ర వుందని, అనేక మంది ఈ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగారన్నారు. ఈ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా పెంపొందించడానికి అవసరమైన సహకారాన్ని అందించాలని జిల్లా కలక్టర్‌ను మంత్రి కన్నబాబు కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వైయస్ఆర్ కంటి పరీక్షల పథకాన్ని ఆరు విడతలుగా అమలు చేసి ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పథకం లో భాగంగా మొదటి విడత ఈ నెల 10 నుండి 16వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని సుమారు ఏడున్నర లక్షల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకోవచ్చునని, ప్రభుత్వం అమలు చేసే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అనంతరం పాఠశాలలో విద్యార్థులకు కంటి చూపు పరీక్షలను మంత్రులు సుభాష్‌చంద్రబోస్, మంత్రి కన్నబాబు, కలక్టర్‌డి.మురళీధర్ రెడ్డిలు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ పథకాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎపిఎస్‌పి జడ్‌పి హైస్కూల్ లో విద్యనభ్యసించి గైనికాలజిస్ట్ గా పని చేస్తున్న డా. లక్ష్మిని మంత్రులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పన రామమోహన్ రావు, డియంహెచ్ఓ డా.సత్యసుశీల, డిఇఓ ఎస్ .అబ్రహం, డిసిహెచ్ఎస్ రమేష్ కిషోర్ , జడ్‌పి సిఇఓ యం.జ్యోతి, ట్రైనీ సబ్ కలక్టర్ ప్రవీణ్ ఆదిత్య, కంటి వెలుగు ప్రోజెక్ట్ అధికారి డా.మల్లిఖార్జున్ రాజు, సమాచార శాఖ డిడి యం.ఫ్రాన్సిస్, తదితరులు పాల్గొన్నారు.